# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 11.07.2025 | 24 క్యారెట్లు 9,88.300 | కిలో వెండి 1,20,000 | 30 °C | సంపుటి:3 | సంచిక:192

www.vishalabharati.com




# వైన్ షాపులు బంద్

- తెలంగాణలో ఒకపక్క బోనాల సందడి మొదలైంది
- మరోవైపు మందుబాబులకు బిగ్ షాక్ తగిలింది
- హైదరాబాద్‌లో బోనాల మోత మోగిపోవాల్సిందే
- వేడుకల్లో పాపం మందుబాబులకు చుక్క లేని పరిస్థితి వచ్చింది
- హైదరాబాద్ నగరంలో మద్యం షాపులు బంద్ చేస్తూ పోలీస్ శాఖ నిర్ణయం
- 13వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు మూసివేత



**స్టేట్ బ్యూరో, విశాలభారతి:**

తెలంగాణలో ఒకపక్క బోనాల సందడి మొదలవ్వగా.. మరోవైపు మందుబాబులకు బిగ్ షాక్ తగిలింది. రాష్ట్రవ్యాప్తంగా బోనాల పండగను అట్టహాసంగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. రాజధాని హైదరాబాద్‌లో బోనాల మోత మోగిపోవాల్సిందే. ఇంతటి వేడుకల్లో పాపం మందుబాబులకు చుక్క లేని పరిస్థితి వచ్చింది. రెండు రోజుల పాటు హైదరాబాద్ నగరంలో మద్యం షాపులు బంద్ చేస్తూ పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది. సికింద్రబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల పండగ సందర్భంగా రెండ్రోజుల పాటు మద్యం షాపులు మూసేయ్యాలంటూ హైదరాబాద్ సీపీ ఆదేశాలు జారీ

మిగతా 2లో



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ క్యాబినెట్ సమావేశం**

- రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ భేటీ
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు
- సంబంధించిన ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ ఆమోదం
- ఈ నెల 25న మరోసారి క్యాబినెట్ సమావేశం
- ఇప్పటి వరకూ 19 సార్లు క్యాబినెట్ సమావేశాలు
- 327 అంశాలపై చర్చించగా, 321 అంశాలకు ఆమోదం

2

# యశోద ఆసుపత్రికి కేసీఆర్

- వైద్యుల సూచనలతో ఇవాళ మరోమారు యశోద ఆస్పత్రికి కేసీఆర్
- సాధారణ వైద్య పరీక్షల కోసం యశోద ఆస్పత్రికి వెళ్లిన కేసీఆర్
- అస్వస్థత నుంచి కోలుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- కేసీఆర్ వెంట హరీష్ రావు, కేటీఆర్‌లు ఉన్నారు.
- వైద్య పరీక్షల అనంతరం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు

2



## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు

# రిమాండ్

- హెచ్‌సీఏ అధ్యక్ష ఎన్నికలో నకిలీ పత్రాలు సమర్పించిన జగన్మోహన్‌రావు
- జగన్మోహన్‌రావుకు సహకరించిన మరో నలుగురికి కూడా రిమాండ్
- శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించిన జగన్మోహన్‌రావు
- జగన్మోహన్‌రావుతో సహా మరో నలుగురు నిందితులకు మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్
- జగన్మోహనరావుపై గతంలో ఎస్ఆర్‌హెచ్ పలుమార్లు సంచలన ఆరోపణలు

**స్టేట్ బ్యూరో, విశాలభారతి:**



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు సంబంధించిన అక్రమాల కేసులో అధ్యక్షుడు జగన్మోహన్‌రావుతో సహా మరో నలుగురు నిందితులకు మల్కాజ్‌గిరి కోర్టు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. అంతకు ముందు జగన్మోహన్‌రావు అరెస్టుకు సంబంధించి సీఐడీ కీలక వివరాలు వెల్లడించింది. హెచ్సీఏలో అక్రమాలు, నిధుల దుర్వినియోగం సహా ఫోర్జరీ సంతకంపై ఆయనను అరెస్టు చేసినట్లు తెలిపింది. శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్‌తో కలిసి గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి కృష్ణయాదవ్ సంతకాన్ని జగన్మోహన్‌రావు ఫోర్జరీ చేసినట్టు సీఐడీ గుర్తించింది.

**గురువారెడ్డి ఫిర్యాదు మేరకు మరో కేసు..**

ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్‌రావుకు కవిత అందించగా ఆ నకిలీ పత్రాలతోనే హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు

మిగతా 2లో



# కవిత మరో లేఖ..!

- కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాలలో ప్రకంపనలు
- బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తప్ప తనకు ఎవరు నాయకులు లేరు
- ఈసారి గులాబీ కారు కు బదులు కూటమి ప్రభుత్వం పై కవిత విమర్శలు
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఉద్దేశిస్తూ లేఖ
- లేఖలో రాష్ట్ర పునర్విభజన అంశాలను లేవనెత్తారు
- ముగిసిన పునర్విభజన విలీన అధ్యాయాలను నేడు తెరమీదకు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఈ మధ్యకాలంలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాలలో ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీలో ఎటువంటి రాజకీయ ప్రకంపనలు సృష్టించాయో అందరూ గమనించే ఉంటారు. బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ తప్ప తనకు ఎవరు నాయకులు లేరని, కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని, బీఆర్ఎస్ ను బీజేపీ లో విలీనం చేసేందుకు కొందరు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు బీజేపీ కోవర్టులుగా బీఆర్ఎస్ లో పని చేస్తున్నారంటూ ఇలా బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా చాల పెద్ద పెద్ద ఆరోపణలే చేసారు కవిత. ఇక ఇప్పుడు కవిత మరో లేఖాస్త్రాన్ని

మిగతా 2లో

# తండ్రిని హత్య చేసిన కుమార్తె

## మనుషుల్లో ప్రేమాభిమానాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతున్నాయి

- తప్పు చేస్తున్నావని మందలిస్తే చాలు
- వారు కన్నవారైనా, కట్టుకున్నవారైనా సరే
- ఏమాత్రం జాలి పడకుండా హతమారుస్తున్నారు
- వివాహేతర బంధానికి అడొస్తున్న కన్నతండ్రిని హత్య
- ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో పడేసింది
- ఈనెల 7న వ్యక్తి మృతదేహం వెలుగులోకి వచ్చింది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

వివాహేతర మనుషుల్లో ప్రేమాభిమానాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతున్నాయి. తప్పు చేస్తున్నావని మందలిస్తే చాలు.. వారు కన్నవారైనా, కట్టుకున్నవారైనా సరే ఏమాత్రం జాలి పడకుండా హతమారుస్తున్నారు. కొన్ని రోజుల క్రితం జీడిమెట్లలో పదో తరగతి చదువుతున్న బాలిక.. తన ప్రేమకు

మిగతా 2లో



## తెలంగాణ నీట్ అర్హుల జాబితా విడుదల

**హైదరాబాద్:** ఈ ఏడాది నిర్వహించిన నీట్-యూజీ పరీక్షలో రాష్ట్రం నుంచి అర్హత సాధించిన 43,400 మంది జాబితాను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం గురువారం విడుదల చేసింది. అయితే ఈ జాబితా కేవలం నీట్‌లో అర్హత పొందిన అభ్యర్థుల వివరాల కోసం మాత్రమేనని.. మెరిట్ జాబితా కాదని వర్సిటీ స్పష్టం చేసింది. పూర్తి ధ్రువపత్రాల పరిశీలన అనంతరం తాత్కాలిక మెరిట్ జాబితాను విడుదల చేయనుంది. ప్రత్యేక వర్గాలకు చెందిన అభ్యర్థులు (ఎన్‌సీసీ, సీఏపీ, పీఎంసీ, ఆంగ్లో-ఇండియన్, ఎస్‌సీసీఎల్) మెరిట్ జాబితాను విడిగా విడుదల చేస్తామని వర్సిటీ రిజిస్ట్రార్ పేర్కొన్నారు. దివ్యాంగ అభ్యర్థులకు మెడికల్ బోర్డు ద్వారా పరీక్ష నిర్వహించి తుది జాబితాను ప్రకటిస్తామన్నారు. నీట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ఈనెల చివరి వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉందని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయ వర్గాలు తెలిపాయి.



# వైన్ షాపులు బంద్

మొదటి పేజీ తరువాయి

చేశారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో 13వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు మద్యం షాపులు మూసేయ్యాలని సీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ సెంట్రల్, ఈస్ట్, నార్త్ జోన్ల పరిధిలోని గాంధీనగర్, చిలకలగూడ, లాలాగూడ, వారాసిగూడ, బేగంపేట, గోపాలపురం, తుకారంగేట్, మారేడ్ పల్లి, మహంకాళి, రామ్‌గోపాల్ పేట, మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న అన్ని మద్యం షాపులు రెండు రోజుల పాటు మూతపడనున్నాయి. బోనాల సందర్భంగా ఈ ఆదివారం రోజున సికింద్రాబాద్‌లో పోలీసులు పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు రోజుల ముందు నుంచే గస్తీ పెంచిన పోలీసులు.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పహారా కాస్తున్నారు. ఉజ్జయిన మహంకాళి బోనాల్లో కీలక ఘట్టం అయిన భవిష్య వాణి రోజు మాతంగి స్వర్ణలత పచ్చికుండపై నిల్చొని చెప్పే భవిష్య వాణి నిజమవుతుందని భక్తుల నమ్మకం. ఈ బోనాల వేడుక చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హైదరాబాద్‌లో బోనాల పండగను తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా చేసుకుంటారు. హైదరాబాద్ నగరంలో నెల రోజుల పాటు ఈ ఉత్సవాలు జరగనున్నాయి. గోల్కొండ, లాల్ దర్వాజ, ఉజ్జయిని అమ్మవారి బోనాలు చాలా ప్రత్యేకం. అందుకోసమే ఈ రెండు రోజులు బోనాలు జరిగే సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా జూలై 13 నుంచి 15 వరకు మద్యం షాపులను బంద్ చేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**స్టేట్ బ్యూరో, విశాలభారతి:**



ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ క్యాబినెట్ 'సమావేశం సుదీర్ఘంగా జరిగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు మీడియాకు వెల్లడించారు. రెండు వారాలకు ఒకసారి క్యాబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ నెల 25న మరోసారి క్యాబినెట్ సమావేశం జరగనుందని ఆయన చెప్పారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయించినట్టు మంత్రి వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్టు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కులగణన విజయవంతంగా పూర్తిచేశామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి ఇప్పటి వరకూ 19 సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించి.. 327 అంశాలపై చర్చించామని, 321 అంశాలకు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాల్లో 96 శాతం అమలు చేశామని చెప్పారు. రాష్ట్రంలో రెండు విద్యా సంస్థలను యూనివర్సిటీలుగా మార్చేందుకు అనుమతించారు. అమిటీ, సెంటినరీ రిహాబిలిటేషన్ ఇన్‌స్టిట్యూట్‌లను విశ్వవిద్యాలయాలుగా మార్చే బిల్లుకు ఆమోదం తెలిపారు. యూనివర్సిటీల్లో 50 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే కేటాయించనున్నట్టు మంత్రి చెప్పారు. కాగా, ఇంతకు ముందు నిర్వహించిన సమావేశంలో ప్రతి 3 నెలలకు ఒకసారి మంత్రివర్గ భేటీ 'స్టేటస్ రిపోర్ట్ మీటింగ్'గా నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇక, తాజా సమావేశంలో మేడిగడ్డ బ్యారేజీల రీపేర్లకు సంబంధించి ఎన్డీఎస్ఏ, విజిలెన్స్ నివేదికలపై కూడా చర్చించారు. అలాగే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సవరణ చట్టం, రేషన్ కార్డుల జారీ, గోశాలల నిర్మాణం, మహిళల కోసం మరిన్ని కార్యక్రమాలు సహా పలు అంశాలు కూడా భేటీలో చర్చకు వచ్చాయి.. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబరు 30లోగా పూర్తిచేయాలని హైకోర్టు గత నెలలో ఆదేశించిన విషయం తెలిసిందే. అయితే, బీసీలకు 42 శాతం కోటా అంశం కీలకంగా మారడంతో ఆర్డినెన్స్‌ను ఆమోదించారు. క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలను చేరువ చేయడం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో స్థానిక స్వపరిపాలన సంస్థలు అత్యంత కీలకంగా ఉంటాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తోన్న పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలంటే స్థానిక ఎన్నికలు పూర్తిచేయాల్సిందేననే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



# తండ్రిని హత్య చేసిన కుమార్తె

మొదటి పేజీ తరువాయి

అడ్డు వస్తుందని చెప్పి.. ప్రియుడితో కలిసి కన్న తల్లిని హత్య చేయించింది. ఈ దారుణాన్ని ఇంకా మర్చిపోకముందే ఇలాంటి మరో భయానక సంఘటన వెలుగు చూసింది. వివాహేతర బంధానికి అడ్డొస్తున్నాడని చెప్పి.. కన్నతండ్రిని అత్యంత దారుణంగా హత్య చేసిందో కుమార్తె. తన వివాహేతర బంధానికి అడొస్తున్న కన్నతండ్రిని.. ప్రియుడు, తల్లితో కలిసి హత్య చేసిందో కుమార్తె. ఆ తర్వాత ఏమాత్రం భయం లేకుండా.. సెకండ్ షో సినిమాకు వెళ్లింది. ఆ తర్వాత తిరిగ్గా వచ్చి.. తండ్రి శవాన్ని క్యాబ్‌లో తీసుకెళ్లి.. ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెరువులో పడేసింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్కేసర్ మండలం ఎదులాబాద్ చెరువులో ఈనెల 7న ఓ వ్యక్తి మృతదేహం వెలుగు చూసిందని స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డెడ్‌బాడీని బయటకు తీయించారు. అయితే మృతదేహంపై గాయాలుండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతి చెందిన వ్యక్తిని హైదరాబాద్ కవాడిగూడ ముగ్గుల బస్తీకి చెందిన వడ్లూరి లింగం (45)గా గుర్తించారు. ఆయనకు కల్లుతాగే అలవాటు ఉందని, అందరితో గొడవ పడేవాడని భార్య శారద(40), కుమార్తె మనీషా(25) చెప్పారు. ఈనెల 6న లింగం ఇంటి నుంచి వెళ్లినట్టు పోలీసులకు తెలిపారు. వారి మాటలపై అనుమానం వచ్చి చెరువు సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించడంతో అసలు విషయం బయటపడింది.

**కల్లు తాగాడని క్యాబ్ డ్రైవర్‌ని నమ్మించి..**

చనిపోయిన లింగం పాతబస్తీలోని ఓ అపార్ట్మెంట్‌లో సెక్యూ రిటీగార్డుగా పని చేసేవాడు. అతడి భార్య జీహెచ్‌ఎంసీలో స్వీపర్‌గా పని చేసేది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె మనీషాకు వివాహమైంది. అయితే కొన్నాళ్ల క్రితం మనీషాకు ఆమె భర్త స్నేహితుడు, జవహర్ నగర్ బీజే నగర్‌కు చెందిన మహ్మద్ జావీద్(24)తో వివాహేతర బంధం ఏర్పడింది. ఈ విషయం తెలియడంతో మనీషా భర్త ఆమెను వదిలివేశాడు. ప్రస్తుతం ఆమె ప్రియుడితో కలిసి మౌలాలీలోని ఓ అద్దె ఇంట్లో ఉంటోంది. అయితే కుమార్తె భర్తను వదిలేసి.. మరొకరితో కలిసి ఉండడం నచ్చని లింగం ఆమెతో పలు మార్లు ఘర్షణ పడ్డాడు. మనీషా తల్లి శారద కూడా.. తన భర్త లింగం తరచుగా తనను అనుమానిస్తున్నాడని.. తనకు ఇతరులతో వివాహేతర బంధాలున్నాయని వేధిస్తున్నాడని కుమార్తెతో చెప్పింది. అప్పటికే తనను తిట్టాడని కోపంతో ఉన్న మనీషా తండ్రిని హత్య చేయాలని నిర్ణయించుకుంది. ఈనెల 5న కుమార్తె నిద్ర మాత్రలు తీసుకొచ్చి తల్లికి ఇచ్చింది. వాటిని కల్లులో కలిపి భర్తకు ఇవ్వడంతో అతడు గాఢ నిద్రలోకి వెళ్లాడు. ఇదే అదనుగా భావించిన మనీషా, ఆమె ప్రియుడు జావీద్, తల్లి శారద.. లింగం ముఖంపై దిండు పెట్టి ఊపిరాడకుండా చేసి చంపేశారు. ఆ తర్వాత వారంతా ఏమాత్రం భయం లేకుండా సెకండ్ షో సినిమాకు వెళ్లి వచ్చారు. ఆపై ఒక క్యాబ్ బుక్ చేశారు. మృతదేహాన్ని కారు ఎక్కిస్తుండగా డ్రైవర్ అనుమానంతో ప్రశ్నించాడు. కల్లు తాగి మత్తులో ఉన్నాడని చెప్పారు. ఎదులాబాద్ వద్ద దిగారు. అక్కడి నుంచి తీసుకెళ్లి చెరువులో పడేశారు. డెడ్‌బాడీ గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వీరు చేసిన దారుణం వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసిన పోలీసులు మనీషా, ఆమె ప్రియుడు జావేద్, తల్లి శారద ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# యశోద ఆసుపత్రికి కేసీఆర్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం సోమాజిగూడ యశోద హాస్పిటల్‌కి వచ్చారు. వారం రోజుల క్రితమే ఆయన ఆస్పత్రిలో చేరిన సంగతి తెలిసిందే. తీవ్ర జ్వరం వల్ల కేసీఆర్‌ని ఆస్పత్రిలో చేర్చినట్లు చెప్పుకొచ్చారు. కోలుకున్న తర్వాత ఆయనను డిశ్చార్జ్ చేశారు. అయితే రెండు, మూడు రోజులు ఆగి మరోసారి కేసీఆర్‌ను ఆస్పత్రికి రావాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో డాక్టర్ల సూచన మేరకు కేసీఆర్ గురువారం నాడు మరోసారి సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వచ్చారు. కేసీఆర్ వెంట హరీష్ రావు, కేటీఆర్‌లు ఉన్నారు. వైద్యుల సూచన మేరకే గురువారం కేసీఆర్ మరోసారి యశోద ఆస్పత్రికి వెళ్లినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వైద్య పరీక్షల అనంతరం కేసీఆర్ ఎర్రవల్లిలోని తన ఫామ్‌హౌస్‌కు వెళ్లే అవకాశమున్నట్లు తెలుస్తోంది. అయితే గత ఐదు రోజులుగా కేసీఆర్ నందినగర్‌లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వారం రోజుల క్రితం కేసీఆర్ తీవ్ర జ్వరంతో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చేరారు. డాక్టర్లు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈక్రమంలో కేసీఆర్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగాయని (హై బ్లడ్ షుగర్), అలాగే సోడియం స్థాయిలు భారీగా పడిపోయాయని (తక్కువ సోడియం లెవెల్స్) వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆయనకు డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడమే కాక.. ఆయన శరీరంలోని సోడియం స్థాయిలను సమతుల్యం చేయడానికి అబ్జర్వేషన్‌లో ఉంచి.. మెరుగైన చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. కేసీఆర్ వయసు, గతంలో ఆయన ఎదుర్కొన్న తుంటి గాయం వంటి ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని వైద్యులు ఆయనను జాగ్రత్తగా చూసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ ఆరోగ్యంపై ఆరా తీసిన సంగతి తెలిసిందే. గత నెల అనగా జూన్ 11వ తేదీన.. కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. అయితే అప్పిటికే ఆయన కాస్త అనారోగ్యంగా ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణ నేపథ్యంలో ఒపెన్ కోర్టుకు తాను రాలేనని.. ఇన్‌సైడ్ విచారణకు హాజరవుతానంటూ కమిషన్‌కు ఆయన స్పష్టం చేశారు. అందుకు కమిషన్ అనుమతి ఇచ్చింది. విచారణ పూర్తయిన తర్వాత ఆయన ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిపోయారు. ఆ తర్వాత కేసీఆర్ అస్వస్థతకు గురవ్వడంతో కుటుంబ సభ్యులు ఆయనని సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో చేర్చారు. కోలుకున్న తర్వాత వైద్యులు ఆయను డిశ్చార్జ్ చేశారు. రెండు, మూడు రోజుల తర్వాత మరోసారి ఆస్పత్రికి రమ్మన్నారు. అందుకే కేసీఆర్ గురువారం నాడు మళ్లీ సోమాజిగూడలోని యశోద ఆసుపత్రికి వెళ్లనున్నారు

## మొదటి పేజీ తరువాయి

# కవిత మరో లేఖ..!

సంధించారు. అయితే ఈసారి గులాబీ కారు కు బదులు



కూటమి ప్రభుత్వం పై కవిత విమర్శలు ఎక్కుపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ను ఉద్దేశిస్తూ రాసిన లేఖలో రాష్ట్ర పునర్విభజన అంశాలను లేవనెత్తారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో ఏపీలో కలిపిన ఎటపాక, కన్నాయిగూడెం, పురుషోత్తపట్నం, గుండాల, పిచ్చుకులపాడు.. ఈ 5 గ్రామాలను తిరిగి తెలంగాణ లో విలీనం చెయ్యాలంటూ కవిత ముఖ్యమంత్రి బాబుకి లేఖ రాసారు. పోలవరం ముంపు పేరిట ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 7 మండలాలను చీకటి ఆర్డినెన్స్ ద్వారా ఏపీలో విలీనం చేసుకున్నారని, ఫలితంగా లోయర్ సీలేరు పవర్ ప్లాంట్ ను లాగేసుకుని తెలంగాణ కరెంట్ కష్టాలకు కారణకులయ్యారంటూ తన లేఖ తో సీఎం బాబు పై విమర్శలు ఎక్కుపెట్టారు కవిత. బీఆర్ఎస్ పార్టీలో తన ఉనికి కోసం పోరాడుతున్న కవిత, తెలంగాణ రాజకీయాలలో తన అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి పదేళ్ల క్రితం ముగిసిన పునర్విభజన విలీన అధ్యాయాలను నేడు తెరమీదకు తెచ్చి తానూ రాజకీయంగా లబ్ది పొందాలి చూస్తున్నారు. ఇటువంటి రాజకీయాలతో తెలంగాణలో మరో సారి ఆంధ్రా - తెలంగాణ అనే సెంటిమెంట్ కు తిరిగి ఆజ్యం పొయ్యాలన్నదే కవిత రాజకీయ వ్యూహమా.? అందుకోసమే పోలవరం ముంపు మండలాల అంశాలను, బనకచర్ల నిర్మాణ పనులను కవిత ఎత్తి చూపుతున్నారు. మరి నాడు తండ్రికి రాసిన లేఖతో తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ అయిన కవిత నేడు బాబు కి రాసిన లేఖతో ఏపీ రాజకీయాలలో కూడా చర్చనీయాంశంగా మారారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదాం

## పార్టీ మైనార్టీ సెల్ సమావేశంలో హరీష్ రావు



**హైదరాబాద్:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సత్తా చాటుదామని బీఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్‌రావు పిలుపునిచ్చారు. మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ హైదరాబాద్ మైనార్టీ విభాగం సమావేశాన్ని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తమది సెక్యులర్ ప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్.. 20 నెలలు గడుస్తున్నా ఒక్క మైనార్టీనేతను మంత్రిగా చేయలేదన్నారు. హైడ్రా, మూసీ పేర్లతో రేవంత్ సర్కార్ ముస్లింల ఇళ్లను కూల్చి వారికి గూడులేకుండా చేసిందన్నారు. మైనార్టీల కోసం ఎన్నికల వ్పుడు హామీలు గుప్పించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక వాటి అమలును పట్టించుకోవడంలేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలని మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మైనార్టీలను కోరారు.

# హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్‌రావుకు రిమాండ్

మొదటి పేజీ తరువాయి



ఎన్నికైనట్టు సీఐడీ విచారణలో తేలింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసు అధికారులు అసలు కారకులపై చర్యలు తీసుకున్నారు. మరోవైపు హెచ్సీఏలో అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై టీసీఏ అధ్యక్షుడు గురువారెడ్డి ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదు చేసిన సీఐడీ దర్యాప్తు చేపట్టింది. జగన్మోహన్‌రావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, సీఈవో సునీల్, శ్రీచక్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షురాలు కవిత ప్రధాన కార్యదర్శి రాజేందర్ యాదవ్‌పై కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐడీ అదనపు డీజీ చారుసిన్హా ఓ ప్రకటనలో తెలిపారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై గతంలో ఎస్ఆర్‌హెచ్ పలుమార్లు సంచలన ఆరోపణలు చేసింది. ఆ దరిమిలా తెలంగాణ రాష్ట్ర సర్కారు విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఎస్ఆర్‌హెచ్ ఫ్రాంచైజీపై హెచ్‌సీఏ అధ్యక్షుడు తీవ్రమైన ఒత్తిడి తెచ్చినట్లు విజిలెన్స్ విచారణలో అధికారులు నిర్ధరించారు. ఆ రిపోర్టు ఆధారంగా నేర పరిశోధన విభాగం కేసు నమోదు చేసింది. గతంలో క్రికెట్ మ్యాచ్లు జరుగే క్రమంలో ఉప్పల్ స్టేడియంలో కాంప్లిమెంటరీ టికెట్లపై హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ మధ్య వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. ఇంతకుముందులా అన్ని కేటగిరిల్లో పాసులు కేటాయించాలని హెచ్‌సీఏ సన్రైజర్స్ ఫ్రాంచైజీని కోరింది. ఎస్ఆర్‌హెచ్ సీఈవో షణ్ముగంతో ఫోన్‌లో మాట్లాడిన హెచ్సీఏ ప్రతినిధులు తమ నిర్ణయాలను తెలిపారు. హెచ్‌సీఏకు కేటాయించే టికెట్లు యథావిధిగా కొనసాగించేటట్లు చూస్తామని అప్పుడే షణ్ముగం తెలిపారు. ఉప్పల్ స్టేడియానికి విజిలెన్స్ : ఇండియన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌ల ఉచిత పాస్‌ల విషయంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్ మధ్య నెలకొన్న వివాదం పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. ఏకంగా ప్రభుత్వం దగ్గరకు వెళ్లడంతో సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ దర్యాప్తును కొనసాగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రంగంలోకి దిగిన విజిలెన్స్ అధికారులు గతంలో ఉప్పల్ స్టేడియానికి చేరుకుని పలుమార్లు సోదాలు జరిపారు. ఒప్పందం ప్రకారం ఐపీఎల్ టికెట్లు కేటాయించినా ఇంకా అదనపు కాంప్లిమెంటరీగా ఇవ్వాలని హెచ్సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు కావాలని బెదరింపులకు దిగారని పలు ఆరోపణలు పెద్ద ఎత్తున వచ్చాయి. టికెట్లు ఇవ్వనందుకు స్టేడియంలోని సన్రైజర్స్ హైదరాబాద్కు ఇవ్వాల్సిన ఎఫ్-3 బాక్సుకు తాళం వేసుకున్నారని ఇటీవల ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం హెచ్‌సీఏ ట్రెజరర్కు మెయిల్ పంపంది. ఇది తీవ్ర చర్చనీయాశం అయ్యి పలుమార్లు వివాదాలకు కారణమైంది.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం
11.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఎన్నిక

### ఆలయ చైర్మన్ గా యార వెంకటేష్ నియామకం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**

యాచారం మండలంలోని గడ్డమల్లయ్య గూడ గ్రామంలోని శ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ ఛైర్మన్ యార వెంకటేష్ , వైస్ ఛైర్మన్ గా దండు యాదయ్య , వరికుప్పల శ్రీశైలం , ప్రధాన కార్యదర్శిగా నర్రె మల్లేష్ , సహా కార్యదర్శులు గౌర లక్ష్మణ్ , గౌర జంగయ్య కోశాధికారిగా బొడ్డు భాషయ్య కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి రవీందర్ రెడ్డి ,బొడ్డు శ్రీశైలం , అచ్చన బీరప్ప లతో కూడిన పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యార వెంకటేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో శ్రీ పోచమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## ఇసుక క్వారీ లారీ పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలి

### రోడ్డు పై రాంగ్ పార్కింగ్ లారీల పై జరిమానా విధించిన -ఎస్సై కృష్ణ ప్రసాద్

**వాజేడు, విశాలభారతి:**



ములుగు జిల్లా ఏటూరు నాగారం ఏ ఎస్ పి శివ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు. పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణా ప్రసాద్ ధర్మారం గ్రామంలో రహదారి పై ఇసుక రవాణా చేస్తున్న లారీల డ్రైవర్లు చెరుకూరు మరియు ధర్మారం గ్రామాల మధ్య రహదారి పై లారీలు రాంగ్ పార్కింగ్ చేయడంతో పేరూరు రాంపురం, ధర్మారం, అయ్యవారిపేట గ్రామాల వాహనదారులకు రవాణా సౌకర్యం ట్రాఫిక్ జామై ఇబ్బంది కలుగుతుందని లారీ డ్రైవర్లను హెచ్చరిస్తూ ధర్మారం , టేకులగూడెం ఇసుక ర్యాంపు యాజమాన్యం లారీల పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేసుకోవాలని రోడ్డుపై లారీలను పార్కింగ్ చేసుకోవడానికి అనుమతి లేదని హెచ్చరిస్తూ పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గుర్రం కృష్ణ ప్రసాద్ రోడ్డు పై ఉన్న 30 లారీలకు జరిమానా విధించడం జరిగింది.



# గురు పూర్ణిమ వేడుకల్లో పాల్గొన్న కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్లోని కమలా నగర్ రామాలయంలో నిర్వహించిన గురు పూర్ణిమ వేడుకల్లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమంలో కమలా నగర్ కాలనీ అధ్యక్షులు టీవీ రావు , ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, సుభద్ర నగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణస్వామి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు దివాకర్, గణేష్, శివయ్య, కిషన్ రావు, కుశల్ కుమార్, సంగ్రామ్, జగదీష్, మదన్ రెడ్డి, శ్రీనివాస్, విష్ణు, సత్యనారాయణ యాదవ్ , బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ తో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్రమైన గీతవృత్తికి కళంకం తెచ్చే నకిలీ వ్యాపారుల పనిపట్టాలి

### శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారులు మాచర్ల భద్రయ్య

**కూకట్ పల్లి, విశాలభారతి:**



గీత కార్మికుల ముసుగులో నకిలీలు కల్లు దందాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు అక్రమంగా దోచుకుంటున్నారు పేద మధ్యతరగతి ప్రజల కు కల్తీ కల్లు విక్రయిస్తూ జీవితాలతో ఆడుకుంటున్నారు . ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేటు , డైజోఫాం ,సిట్రస్ యాసిడ్ లాంటి రసాయనాలను నగర శివారు పారిశ్రామిక వాడలలోని కొన్ని పరిశ్రమల నుంచి చాటుగా కొనుగోలు చేసి కల్తీ కల్లు తయారీకి ఉపయోగిస్తున్నారు . ఈ దందాలు తెలిసి కూడా సంబంధిత అధికారులు లంచాలకు మరిగి ఈ కల్తీ వ్యాపారాన్ని నిర్మూలించకపోవడంతో ఎన్నో కుటుంబాలు అనారోగ్యాలు బారిన పడి ఆర్థికంగా చితికి పోతున్నాయి . ఇప్పటికైనా నకిలీ గీత కార్మికుల ఆగడాలను అరికట్టకపోతే మునుముందు మరెన్నో ఘోరాలను చూడాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నా ము. ముఖ్యంగా ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ నకిలీ గీత కార్మికుల కు తాటి చెట్టు ఎక్కి కల్లు తీసే పరీక్షలు పెట్టి అనర్హుల కల్లు దుకాణం లైసెన్సులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అర్హులైన గీత కార్మికులను గుర్తించి వారికి దుకాణం లైసెన్సులు మంజూరు చేయాలని కోరుతున్నాము . మాయదారి కల్లు మాఫియా నిర్వహిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. పవిత్రమైన గీత వృత్తికి కళంకం తీసుకొస్తున్న వారి ఆటలు సాగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం . హైదరాబాద్ అడ్డగా కల్లు మాఫియా నిర్వహిస్తూ ప్రమాదకరమైన రసాయనాలను మన తెలుగు రాష్ట్రాల్లో నే కాకుండా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ , రాజస్థాన్ మరికొన్ని రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. ఇలాంటి దుర్మార్గమైన వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని పోలీసులు అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నాను.

## మల్నాడు డ్రగ్ పార్టీ కేసులో దర్యాప్తు ముమ్మరం

**హైదరాబాద్:** మల్నాడు రెస్టారెంట్ డ్రగ్ పార్టీ కేసులో ఈగిల్ టీమ్ దర్యాప్తును ముమ్మరం చేసింది. 9 పబ్స్ పైన ఈగల్ కేసులు నమోదు చేసింది. ఇప్పటికే, పబ్బుల యజమానులకు నోటీసులు జారీ చేసింది. వచ్చే వారం తమ ఎదుట హాజరు కావాలని పబ్బు యజమానులకు నోటీసులు అందజేశారు.

## గట్టు మొగలయ్యని సన్మానించిన బీసీ యువకులు

**చౌటుప్పల్, విశాలభారతి:**



మండలంలోని బీసీ పొలిటికల్ జేఏసీ చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండల కన్వీనర్ గా గట్టు మొగలయ్య ముదిరాజ్ ఎన్నికైనట్లు నియామక పత్రం అందుకున్న సందర్భంగా అతనికి తంగడపల్లి గ్రామ బిసి యువకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లమోని శంకరయ్య ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, అన్నమోని వెంకటేష్ ముదిరాజ్, చింతల నర్సింహ ముదిరాజ్, నక్క నాగరాజు ముదిరాజ్ , బొల్లమోని సంపత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా డాక్టర్ ముజీబ్ జన్మదిన వేడుకలు








**హైదరాబాద్, విశాలభారతి:**



జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్ కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట ఈఎన్టి ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం తర్వాత వెటర్నరీ సుల్తాన్ బజార్ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది శిశువిహార్ లో, క్యాన్సర్ ఆస్పత్రిలో నీలోఫర్ ఆస్పత్రిలో డాక్టర్ ఎస్ ఎం హుసేని ముజీబ్ పాల్గొని కేక్ కట్ చేసి పేషంట్లకి పండ్లు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జిహెచ్ఎస్ గాంధీభవన్ స్కూల్లో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ, డాన్ బాస్కో ఆర్ఫన్ చిల్డ్రన్స్ కీ నిత్యవసర వస్తువులు అందజేత, నాంపల్లి యూసుఫ్ బాబా దర్గాలో చదార్ సమర్పించారు. హైదరాబాద్ డీఈవో కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం బంగారు మైసమ్మ ఆలయంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తర్వాత గాంధీ ఆసుపత్రి కింగ్ కోటి ఆసుపత్రి లో పేషంట్లకి పండ్లు పంపిణీ చేయడం జరిగింది . టిన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ భవన్ లో భారీ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్, కోశాధికారి సత్యనారాయణ గౌడ్, స్పోర్ట్స్ సెక్రటరీ బొలిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా పబ్లిసిటీ సెక్రటరీ వైదిక శాస్త్ర ఈసీ శ్రీధర్, సిటీ అధ్యక్షులు శ్రీకాంత్ కార్యదర్శి హరి క్యాన్సర్ హాస్పిటల్ అధ్యక్షులు శివకుమార్ ఈ ఎన్ టి అధ్యక్షులు తూముకుంట రాజు ఈఎస్ఐ అసోసియేట్ అధ్యక్షులు రాజ్ కుమార్ డెంటల్ అధ్యక్షులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

### గడ్డమల్లాయ గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్ ఎన్నిక

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**



యాచారం మండలంలోని గడ్డమల్లయ్యాగూడ ముదిరాజ్ సంఘం నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా యార అశోక్ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడు గా యార మల్లయ్య , కార్యదర్శి గోదాసు కృష్ణయ్య ,కోశాధికారిగా యార వెంకటేష్ , సంయుక్త కార్యదర్శి యార భిక్షపతి లతో కూడిన పూర్తిస్థాయి కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. కమిటీలో సలహాదారులుగా 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యార అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలతో ఇల్లు సీజ్

### జిహెచ్ఎంసి పర్మిషన్ లేకుండా నిర్మాణం

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



అనుమతులు లేకుండా నిర్మించిన ఓ ఇంటిని హైకోర్టు ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ అధికారులు గురువారం సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ రవికుమార్ కథనం ప్రకారం.. హైకోర్టు ఉత్తర్వులు డబ్ల్యూ పి నంబర్ 35623 ప్రకారం అత్తాపూర్ డివిజన్ పరిధిలో ఉన్న హౌస్ నెంబర్ 4-1-114 ఇల్లును గురువారం టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో సీజ్ చేశారు. ఇంటి నిర్మాణం కోసం అనుమతులు లేకపోవడంతో గతంలో మున్సిపల్ అధికారులు షోకాస్ నోటీసులు, స్పీకింగ్ ఆర్డర్స్ ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. దీంతో హైకోర్టు ఆదేశాల మేరకు సీజ్ చేసినట్లు డిప్యూటీ కమిషనర్ రవికుమార్ పేర్కొన్నారు. తప్పనిసరిగా అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లేదంటే సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆశీస్సులు అందరిపై ఉండాలి

### జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్, విశాలభారతి:**



మన్సూరాబాద్ డివిజన్, శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి నేపథ్యంలో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఛైర్మన్, జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కుటుంబ సమేతంగా మరియు పరిసర కాలనీల నుండి విచ్చేసిన భక్తులతో కలసి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..గురు పౌర్ణమి హిందూ ధర్మంలో అత్యంత పవిత్రమైన పర్వదినంగా పరిగణించబడుతుందని ప్రతి ఏడాది ఆషాఢ పౌర్ణమి నాడు ఈ పండుగను జరుపుకుంటారని ఈ రోజు జ్ఞాన దాతలైన గురువులకు మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసే ప్రత్యేక సందర్భమని పేర్కొన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసి సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ సభ్యులు & సేవకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మొద్దు నరసింహారెడ్డి, మోహన్ రెడ్డి, సాయినాథ్, రామచంద్రారెడ్డి, సత్తయ్య, జగన్మోహన్ రెడ్డి, రవిందర్ రెడ్డి, బాల మురళి, మీనేష్, హరీష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, చంద్రశేఖర్, నవీన్, మంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్ సి హెల్త్ క్యాంపులో పాల్గొన్న కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

ప్రధాన మంత్రి టీబీ ముక్త అభియాన్ కార్యక్రమం లో భాగంగా హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో(పీహెచ్ సి) నిర్వహించిన హెల్త్ క్యాంపు లో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని టీబీ గ్రస్తులకు నిత్యావసర వస్తువులు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి... మాట్లాడుతూ భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు భారతదేశంలో 2025 నాటికి టీబీ వ్యాధిని నిర్మూలించాలనే ఉద్దేశంతో వారు ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అందులో భాగంగా టీబీ వ్యాధి గ్రస్తులకు ప్రతినెల నేరుగా 500 రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అంతేకాకుండా పౌష్టికాహారం లోపం పోవాలనే ఉద్దేశంతో వ్యాధి ఉన్నవారికి ప్రతి నెల పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని అందులో భాగంగా కార్పొరేటర్ ఈ యొక్క కార్యక్రమంలో పలువురు టీబీ గ్రస్తులకు బియ్యం, నూనె, పాపులు మొదలగున్న నిత్యవసర వస్తువులను వారు అందజేశారు. అదేవిధంగా హెల్త్ క్యాంపులో 200కు పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని, టీబీ, డయాబెటిక్స్, బీపీ, వ్యాధులకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి చికిత్స,ఉచిత మందులు అందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి డియంహెచ్ఓ పాపారావు , వైద్యులు మిసభ షహీన్ గారు,డాక్టర్ హరీష్ ,డాక్టర్ సోహెల్ , ల్యాబ్ టెక్నీషియన్స్ సాగర్, వంశీ ,ఏ యన్ యం ఎస్ వినోద్ధ , మంజుల, పార్వతి తోపాటు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉగాది ఎల్లప్ప , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ , డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ, బీజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మై ఆటో సేఫ్ స్టిక్కర్లతో అందరికీ ఉపయోగం

### ట్రాఫిక్ ఏసిపి బాలాజీ

**రాజేంద్రనగర్, విశాలభారతి:**



మై ఆటో సేఫ్ స్టిక్కర్లతో ఆటో డ్రైవర్లతోపాటు ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని రాజేంద్రనగర్ ట్రాఫిక్ డివిజన్ ఏసిపి బాలాజీ సూచించారు. ఇందుమూలముగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు వారు తెలియజేయునది ఏమనగా, రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో తిరుగుతున్న ఆటో డ్రైవర్లు తమ ఆర్సీ, లైసెన్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీలు తీసుకొని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కు వచ్చి, మై ఆటో ఈజ్ సేఫ్ లో మోటారు వాహనాల చట్టం రూల్ 269, 270 ప్రకారము నమోదు చేసుకోవాలి. నమోదు చేసుకున్న ఆటోలో ప్రయాణించే మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులకు పూర్తి భద్రత ఉంటుంది, నమోదు చేసుకున్న ఆటో ఎవరైనా చోరీ చేసినా మరియు చోరీ చేసిన ఆటో ఎక్కడ ఉన్నది ఆటోపై అతికించిన స్టికర్ ద్వారా పోలీస్ వారు గుర్తించి ఆటో ఓనర్ కు అప్పగిస్తారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
11.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## శ్రీనివాస్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలోఎపిఓ గా విధులు నిర్వహిస్తున్న కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వలన మనస్థాపానికి గురై రెండు రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు వారి ఇంటికి వెళ్లి వారి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని,ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని,ఎన్నికల వేల ఉద్యో గులకు అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కగానే ఉద్యోగులకు కనీసం వేతనాలు కూడా ఇవ్వకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దివాలా తీసే పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతుందని, తుగ్లక్ పాలన కొనసాగుతుందని,ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఈ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాల్సిందేనని,రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ ఘోరంగా ఉంది ఇప్పటికే నీళ్లు లేక కరెంటు కోతలతో అల్లాడుతున్న రైతులకు ఎరువులు కూడా సక్రమంగా అందడం లేదని,ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి రైతులను,ఉద్యోగులను ఆదుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పసునూరి నవీన్,జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,మండల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఈటల రాజేందర్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** గురు పూర్ణిమ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెడ్డి పాల్గొనడం జరిగింది, బీజేపీ మేడ్చల్ మల్కాజ్ గిరి అర్బన్ జిల్లా సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా సభ్యులను గౌరవంగా సత్కరించడం జరిగింది, ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా శాలువాతో గౌరవంగా సత్కరించడం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి అర్బన్ జిల్లా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్లో వసూల్ రాజా .!

**చిన్నగూడూరు, విశాలభారతి:**



కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు కొంతమంది కాంగ్రెస్ నాయకులకు కనక వర్షం కురిపిస్తున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. నిరక్షరాసులైన పేదవారిని, దళితులను టార్గెట్ చేసి మరి ఇల్లు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి ఘటన చిన్నగూడూరు మండల కేంద్రంలో తాజాగా వెలుగు చూసింది. నిరక్షరాసులైన దళితునికి ఇల్లు ఇప్పిస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సుదగాని నగేష్ మాయమాటలు చెప్పి కొంత సొమ్ము వసూలు చేసి రేపు మాపు వస్తాది అంటూ మభ్య పెడుతు ఒడడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు ఆ నాయకునికి దేహ శుద్ధి చేసినట్టు సమాచారం. ఇదే కాకుండా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బిఆర్ఎస్ కోవర్టుగా మారి కాంగ్రెస్ పార్టీలో జరిగే అంతర్గత సమాచారాన్ని అంతా బి ఆర్ ఎస్ నాయకులకు చేరవేసేవారని అందుకు ప్రతిఫలంగా ఆతని తమ్ముడికి సైతం డబుల్ బెడ్ రూమ్ ఇప్పిచ్చినట్టు ఇతనిపై అనేక ఆరోపణలు వస్తున్నాడంట గమనార్హం. అలాగే పార్టీ ఫాండ్ సైతం తానొక్కడే అనుభవించినట్టు ఆరోపణలు గుప్పమంటున్నాయి.



# అక్రమ నిర్మాణాలను తొలగించాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పుర పరిధిలోని వలిగొండ కు వెళ్లే రోడ్డులో సర్వేనెంబర్ 176లో బఫర్ జోన్ సంబంధించి నాలా స్థలం ఆక్రమించుకుని నిర్మాణం చేపట్టినారు. ఇట్టి నిర్మాణనికి ఎన్ఓసి కి సంబంధించిన పవర్ ఎవరు ఇచ్చారు. పర్మిషన్ ఏ విధంగా వచ్చినది. గతంలో ఈ యొక్క స్థలంలో నిర్మాణాలను జిల్లా కలెక్టర్ తొలగించారు. నేడు నాటి కలెక్టర్ మరియు పురపాలక పాలకవర్గం లేని సమయంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో రోజున స్థానిక మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన గాని ఇంతవరకు అక్రమ కట్టడాలు ఆగలేదు. కావున వీటిపై తగు విచారణ జరిపి వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి ఈ యొక్క స్థలం మరియు నాలాకు రక్షణ కల్పించాలని స్థానిక ఆర్డీవో చౌటుప్పల్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్,రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,దూడల భిక్షం గౌడ్, రమణగోని శంకరయ్య,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,చినుకుని మల్లేశం, పోలోజు శ్రీధర్ బాబు,గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల జంగయ్య గౌడ్,ఉడుగు యాదయ్య గౌడ్, ఉబ్బు బిక్షపతి,కాసుల వెంకటేశం, గోశిక పురుషోత్తం,దిండు భాస్కర్, తడక సురేఖ,గోశిక నీరజ,పాలెం అశోక్,కానుగు శేఖర్,ఉప్మాగుల నాగరాజు,తోకల సాయి,బుడ్డ సురేష్,బడుగు కృష్ణ, పబ్బావంశీ గుండెబోయిన వేణు,ఇటికాల దామోదర్ రెడ్డి,వరగంటి భాను ప్రకాష్, గౌతమ్, కళ్యాణ్ రెడ్డి,కార్తీక్ రెడ్డి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హస్తినాపురం డివిజన్ ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం

### కార్పొరేటర్ సుజాత నాయక్

**ఎల్బీనగర్, విశాలభారతి:**



హస్తినాపురం డివిజన్ లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ కోరారు. జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని డివిజన్ పరిధిలో నిపలు కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్య చేయాలని కోరారు. ఇందిరా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయల భోజన మరియు టిఫిన్ పథకం టీకేఆర్ చౌరస్తా వద్ద మరియు హస్తినాపురం సెంట్రల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులను కోరడం జరిగింది దానికి అధికారులు సానుకూలంగా స్పందించినట్టు ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలపడం జరిగింది . హస్తినాపురం డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్, గణేష్ నగర్, శ్రీ రమణ కాలనీ, అగ్రికల్చర్ కాలనీ, విశ్వేశ్వరయ్య కాలనీలో రోడ్లకు సంబంధించి నాలుగు కోట్ల నిధులు మంజూరు చేయాలని దానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. హస్తినాపురం డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు సుమారు 50కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయడమే కాకుండా పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నట్లు తెలిపారు.

# వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం

### సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్మన్ ముత్తినేని వీరయ్యను ఘనంగా సన్మానించిన వికలాంగుల సంఘం సభ్యులు

### ముఖ్యఅతిథిగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**



వికలాంగుల సంక్షేమ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమ సహకార సంఘం రాష్ట్ర కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ గా తనకు అవకాశం కల్పించినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, క్యాబినెట్ మంత్రుల సహకారంతో వికలాంగుల ప్రగతి కోసం తమకు అందించిన తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపారు, గత పది ఏళ్లలో టిఆర్ఎస్ పార్టీ పాలనలో చేయలేని అభివృద్ధి ఒకే ఒక్క సంవత్సర కాలంలో వికలాంగుల సంక్షేమంలో చేసి చూపించడం జరిగిందని అన్నారు, వికలాంగుల సంక్షేమ సహకార సంస్థ చైర్మన్ గా నేటితో ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందుకు సంక్షేమ సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సహకార సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పూర్ణిమ మహోత్సవం





### చైర్మన్ కళ్లెం శంకర్ రెడ్డి

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

శ్రీ షిరిడి సాయిబాబా సేవ ఆశ్రమం ఆధ్వర్యంలో ఘనంగా గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కళ్లెం శంకర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీ షిరిడి సాయిబాబా సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో తొర్రూర్ క్రాస్ రోడ్ హయత్ నగర్ నందు ఏర్పాటు చేసిన గురు పూర్ణిమ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కి ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని, కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయిబాబా సేవ ఆశ్రమ కమిటీ సభ్యులు బద్దం ప్రమోద జనార్ధన్ రెడ్డి, బొమ్మిడి జ్యోతి యాదిరెడ్డి, కళ్లెం సృజన భరద్వాజ రెడ్డి, సరస్వతి చెంచి రెడ్డి, అనురాధ అంజయ్య, వసంత సుదర్శన్ రెడ్డి, సుజాత పేరప్ప నాయుడు తోపాటు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు అరెస్ట్

**కుషాయిగూడ, విశాలభారతి:**

హెచ్ సీ ఏ అధ్యక్షుడు, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ యజమాని, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు సమీప బంధువైన జగన్ మోహన్ రావును ఐపీఎల్ సీజన్ లో ఎస్ఆర్ హెచ్, హెచ్ సిఏ మధ్య టికెట్స్ విషయంలో వివాదం. ఐపీఎల్ టిక్కెట్ విషయంలో అక్రమాలకు పాల్పడ హెచ్ సీ ఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావును గురువారం కుషాయిగూడలోని మల్కాజిగి కోర్ట్ కి తరలించారు పోలీసులు. హెచ్.సీ.ఏ అధ్యక్షుడు, నోటీసులు ఇవ్వకుండా అక్రమ అరెస్టు చేశారని ఆరోపించిన జగన్ మోహన్ రావు ఆరోపణ.

## కానీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

### తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్

**తుంగతుర్తి, విశాలాభారతి:**



ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించనున్న రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలుగా వెనకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాణించుటకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించుటకు శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రులు నల్ల మాస ఉత్తమ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి, గోవర్ధన్, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జై బాబు జై భీమ్ సమ్విదాన్ కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, మారగాని వెంకటయ్య, నల్లు రామచంద్రారెడ్డి, రుద్రరామచంద్రయ్య, రేగటి రవి, కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రెడ్డి, ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండరాజు, నాగరాజు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



## టిపిసిసి అధ్యక్షులును కలిసిన పెద్ది కృష్ణమూర్తి

**దేవరుప్పుల, విశాలభారతి:**

టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ప్రస్తుతం పాలకుర్తి నియోజకవర్గం లో, స్వాతంత్ర (ఇండిపెండెంట్) అభ్యర్థులదే పై చేయి ఉండబోతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దూరమవుతుందని, కాంగ్రెస్ పార్టీ తన సస్పెన్షన్ విషయంలో పునరాలోచన చెయ్యకపోతే, ఇండిపెండెంట్ అభ్యర్థులకే, తన మద్దతు కూడా ఉంటుందని పెద్ది.క్రిష్ణమూర్తి తెలియజేశారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వన మహోత్సవం

**ఆర్మూర్, విశాల భారతి:**



నందిపేట్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. చెట్లను నాటడం వలన పచ్చదనం మరియు వాతావరణ సమతుల్యత, కాలుష్య నివారణ జరుగుతుంది. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీ ఓ లక్ష్మీ ప్రసాద్, కళాశాలప్రిన్సిపాల్ రాజ్ కుమార్, ఏపీవో సవిత, పంచాయతీ కార్యదర్శి మహేందర్, జాతీయ సేవా పథకం ఆఫీసర్ లక్ష్మణ్ శాస్త్రి అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**దేవరప్పుల, విశాలభారతి:**

మండలం రామరాజు పల్లి గ్రామానికి చెందిన ఎలగందుల నరసింహ వయస్సు 45 తండ్రి కొండయ్య కులం కుమ్మరి గ్రామం రామరాజు పల్లి గుత్తి వ్యవసాయం కూలి సంతానం ముగ్గురు ఆడపిల్లలు పెద్ద అమ్మాయి వివాహం జరగగా ఇంకా ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివరాలు గల వ్యక్తి సింగరాజు పల్లి గ్రామంలో వివేరా దాబా వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం తగిలి అక్కడి కక్కడే మరణం చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని దేవరుప్పుల ఊర ఎస్సై సృజన్ కుమార్ ప్రమాదానికి గురైన ప్రదేశాన్ని సందర్శించి బాడీని పోస్ట్మార్టంకు తరలించి ఎంక్వయిరీ చేపట్టారు.

## ప్రత్యేక పూజలో పాల్గొన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**

గురుపౌర్ణమి సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ శ్రీ సాయిబాబ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు కొత్తకురుమ శివకుమార్, సైదయ్య, నీళ్ళ మహేష్ గౌడ్, రమేష్, భాను, భూపాల్ రెడ్డి, సుమన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు యశోదాలో చేరిన కెసిఆర్

**హైదరాబాద్:** మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ మరోమారు ఆస్పత్రిలో చేరారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు.